విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల సోమవారం 23 సెప్టెంబర్ 2024 పేజీలు : 4 వెల : 2.00



## కుప్పకూలిన హైదరాబాద్ రియల్టీ..

# ఇల్లు కొనాలా వద్దా..



**మన వార్త** దేశంలోనే హైదరాబాద్ రియల్టీ మార్కెట్ ఒకప్పుడు పెద్ద బూమ్ చూసింది. నగరంలోని కోకాపేట్ ప్రాంతంలో ఎకరం భూమి రికార్డు స్థాయిలో రూ.100 కోట్లు పలికి రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలనే కాకుండా దేశంలోని చాలా మందిని షాక్ కి గురిచేసింది.వాస్తవానికి నగరానికి విపరీతంగా పెరిగిన పెట్టుబడులు, క్యూ కట్టిన ప్రాజెక్టులు రద్దీని పెంచేసింది. ఈ క్రమంలో సొంతిల్లు కొనుక్కునేందుకు బ్యాంక్ లోన్స్ రావటంతో చాలా మంచి డిమాండ్ కనిపించింది.అయితే ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన తర్వాత కొంత రియల్టీ బూమ్ తగ్గిందని చాలా మంది చెబుతున్నారు. దేశంలోని టాప్ నగరాల్లో కూడా రియల్టీ బూమ్ తగ్గినట్లు డేటా చెబుతోంది. ఏడాది ప్రాతిపదికన జూన్-సెప్టెంబర్ త్రైమాసిక కాలంలో తగ్గిన ఇళ్ల అమ్మకాలను పరిశీలిస్తే.. హైదరాబాదులో అమ్మకాలు ఏకంగా 42 శాతం పడిపోయాయి. దీని తర్వాత బెంగళూరులో 26 శాతం, కలకత్తాలో 23 శాతం, పూణేలో 19 శాతం, చెన్నైలో 18 శాతం, ముంబైలో 17 శాతం, థానేలో 10 శాతం ఇళ్ల అమ్మకాలు పడిపోయాయని ప్రాప్ ఈక్విటీ నివేదిక వెల్లడించింది. దేశంలోని అగ్రగామి నగరాల్లో హౌసింగ్ మార్కెట్ ప్రస్తుతం పెద్ద మందగమనాన్ని చూస్తోంది.హైదరాబాద్ మార్కెట్ విషయానికి వస్తే ఈ పరిస్థితులు మరికొన్ని నెలలు కొనసాగవచ్చని రియల్టర్లు భావిస్తున్నారు. మార్కెట్లో స్తబ్ధత, దిద్దుబాటు కొనసాగుతున్నప్పటికీ చాలా కొత్త ప్రాజెక్ట్‌లు రాబోతున్నాయి. ఇవి 2025-26లో చాలా యూనిట్లు మార్కెట్‌కి అందుబాటులోకి వస్తాయని తెలుస్తోంది. సామాన్యులు ఊహలకు సైతం అందని స్థాయిల్లో ప్రాపర్టీల రేట్లు పెంచటంతో పాటు సమంజసం కాని బిల్డర్ల ఎక్స్‌పెక్టేషన్స్ వంటి సమస్యలు మార్కెట్లలో కొనుగోలుదారులకు పెద్ద ఇబ్బందిని కలిగిస్తున్నాయి. రాబోయే కొద్ది నెలల్లో రియల్ ఎస్టేట్ మార్కెట్ మరింత దిగజారుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.డిమాండ్ తగ్గుదల 2025 చివరి వరకు కొనసాగవచ్చని తెలుస్తోంది. ఈ క్రమంలో అద్భుతమైన డీల్‌ల కోసం కొనుగోలుదారులు మరో 6-8 నెలలు వేచి ఉండాల్సి ఉంటుందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఫాన్సీ, ఆకర్షణీయమైన ప్రకటనలతో మోసపోకుండా సరైన ప్రాపర్టీ కొనుగోలు కోసం డబ్బును రెడీగా ఉంచుకోవటం ఉత్తమ మార్గంగా చాలా మంది సూచిస్తున్నారు.

# నిలిచిపోయిన కేదార్‌నాథ్ యాత్ర...



**మన వార్త** కేదార్‌నాథ్ ఆలయానికి మార్గంలో జంగల్ చట్టీకి సమీపంలో శనివారం యాత్రను నిలిపివేసినట్టు రుద్రప్రయాగ్ జిల్లా ఎస్పీ అక్షయ్ ప్రహ్లాద్ కోండె విలేకరులకు తెలిపారు.నడకమార్గంలో యాత్రను చేపట్టినవారు మధ్యలో ఎక్కడైనా ఆగాలని, సోన్‌ప్రయాగ్, గౌరీకుండ్ వద్ద వసతులు పరిమితంగా ఉన్నాయని భక్తులను కోరారు.ప్రస్తుతం 'ట్రెక్ రూట్'లో (కొండలపై దారి) దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు జరుగుతున్నాయని, దీంతో తిరుగు ప్రయాణం చేస్తున్న యాత్రికులు, గౌరీకుండ్, సోన్‌ప్రయాగ్ నుంచి వెళ్తున్న యాత్రికులను ఆపేశారు.

# అల్లూరి జిల్లాలో విషాదం

## జలపాతంలో కొట్టుకుపోయిన ఐదుగురు మెడికోలు




**మన వార్త** అల్లూరి జిల్లా మారేడుమిల్లి జలతరంగిణి జలపాతం వద్ద విషాదం చోటు చేసుకుంది. సరదాగా వాటర్ ఫాల్స్?ను చూసేందుకు వచ్చిన ఐదుగురు వైద్య విద్యార్థులు వరద ప్రవాహంలో కొట్టుకుపోయారు.ఎగువ నుండి వస్తోన్న వరదతో పాటు అల్లూరి జిల్లాలో కురిసిన వర్షానికి జలతరంగిణి జలపాతం పొంగి పొర్లుతోంది. ఈ క్రమంలో వాటర్ ఫాల్స్? అందాలను వీక్షించేందుకు -ఏలూరు ఆశ్రమ మెడికల్ కాలేజీకి చెందిన వైద్య విద్యార్థులు పిక్నిక్?కు వచ్చారు. సరదాగా జలపాతంలోకి దిగి ఈత కొడుతుండగా.. ఒక్కసారిగా జలపాతానికి వరద పొటెత్తింది.దీంతో స్నానానికి దిగిన ఐదుగురు మెడికోలు వరద ఉధృతికి కొట్టుకుపోయారు. ఇందులో ఇద్దరు విద్యార్థులు కాజ్ వే వద్ద చిక్కుకుని సురక్షితంగా బయటకు రాగా.. మిగిలిన ముగ్గురు గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. స్థానికుల సహాయంతో గల్లంతైన మెడికోల కోసం సహాయక చర్యలు చేపట్టారు. ఘటన స్థలంలో వర్షం కురుస్తుండటంతో పాటు చీకటి పడటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని అధికారులు వెల్లడించారు. గల్లంతైన విద్యార్థులను హర్షదీప్, సౌమ్య, అమృతగా పోలీసులు ఐడెంటీఫై చేశారు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సామాన్లు తీసుకునే టైం కూడా ఇస్తలేరు..

# కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న బాధితులు...



**మన వార్త** హైడ్రా కూల్చివేతలపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం సామాన్లు తీసుకునే టైం కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇది అసలు ఏ మాత్రం కరెక్ట్ కాదు.. ఇది అధికారుల తప్పే. వాళ్లు కట్టడానికి అసలు పర్మిషన్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. అకారణంగా కూల్చివేసి మా కుటుంబాల్ని రోడ్డున పడేశారని విలపిస్తున్నారు. వారి రోదనలు అరణ్య రోదనలు గానే మిగిలిపోతున్నాయి. కాగా, హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కూకట్‌పల్లిలోని నల్లచెరువులో ఆక్రమంగా నిర్మించిన కట్టడాలను హైడ్రా సిబ్బంది కూల్చివేస్తున్నారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి. నల్లచెరువు విస్తీర్ణం 27 ఎకరాలు ఉండగా.. 14 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. ఇందులో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో 7 ఎకరాలు ఉన్నట్లు తేలింది. బఫర్‌జోన్‌లోని 4 ఎకరాల్లో 50కిపైగా పక్కా భవనాలు, అపార్టుమెంట్లు నిర్మించారు. ఎఫ్‌టీఎల్‌లోని 3 ఎకరాల్లో 25 భవనాలు, 16 షెడ్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నివాసం ఉన్న భవనాలను మినహాయించి చెరువు ఆక్రమించి నిర్మించిన 16 షెడ్లను అధికారులు కూల్చివేస్తున్నారు. ఇప్పటికే వారందరికి అధికారులు నోటీసులు జారీచేశారు. దీంతోపాటు అమీన్‌పూర్ పరిధిలోనూ అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేస్తున్నది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## తెలంగాణలో ఐదు రోజులపాటు

# భారీ వర్షాలు...



**మన వార్త** తెలంగాణలో రాగల ఐదు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆవర్తన ప్రభావంతో కొన్ని చోట్ల అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వాయువ్య పరిసర పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సోమవారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ప్రకటించింది. రాష్ట్రంలో 11జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అదిలాబాద్, ఆసిఫాబాద్ ,మంచిర్యాల ,నిర్మల్ , పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు , భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం , నల్గగొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట , యాదాద్రి భువనగిరి , రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ ,వికారబాద్, సంగారెడ్డి,మెదక్ ,మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట్ ,గద్వాల జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్టు తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం వివిధ శాఖల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ప్రజలు కూడా అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించింది. గడిచిన 24గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అతి భారీ వర్షం కురిసింది. యాదాద్రి భువనగిరిలో అత్యధికంగా 77 మి.మి వర్షం కురిసింది. గ్రేటర్ హైదరాబాద్ నగరం పరిధిలోని ఆసిఫ్‌నగర్‌లో 63.8, గోల్కొండలో 63.1, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 61.2, మంచిర్యాల జిల్లా బీమారంలో 61.2, జగిత్యాల జిల్లా మేడిపల్లిలో 60.8, యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారంలో 50.3, గ్రేటర్ పరిధిలోని సికింద్రాబాద్‌లో 49.9, ఖైరతాబాద్‌లో 49.9, నిర్మల్ జిల్లా పెండిలో 48.6 మి.మి చొప్పున వర్షం కురిసింది.

## సీతారాం ఏచూరి సంస్మరణ సభలో పాల్గొన్న కొత్తగూడెం శాసనసభ్యులు కోణంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 22 మన (వార్త ప్రతినిధి )**

కొత్తగూడెం: సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభలో ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ సీతారాం ఏచూరి గారి మరణం కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటు అని భారతదేశంలోని పీడిత ప్రజల కోసం నిలబడ్డ ఏచూరి సీతారాం గారు ఈరోజు మన మధ్య లేకపోవడం బాధాకరమని, వారి మరణం మహోన్నతమైనదని వారి ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు పార్టీలు మరింత కృషి చేయవలసిన అవసరం ఉందని వారి లోటు ఎన్నటికీ తీర్చలేనిదని వారన్నారు.

## భక్తి శ్రద్ధలతో బ్రహ్మాండంగా వేడుకలు జరుపుకోవాలి



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ .22. (మన వార్త ప్రతినిధి ):**

భక్తి శ్రద్ధలతో బ్రహ్మాండంగా దేవి శరన్నవరాత్రులు జరుపుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్య సమాజ్ భవన్ (దయానంద విద్యా మందిరం)లో ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న దేవి శరన్నవరాత్రులను ఎంతో వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలి అని ఆకాంక్షించారు . మొన్న జరిగిన వినాయక చవితి పండుగను ఎంత ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందో అదే స్ఫూర్తితో రానున్న దసరా నవరాత్రులను కూడా అంతే ఘనంగా జరుపుకుందామని, ఉత్సవాల యొక్క పవిత్రత కు ఏమాత్రం భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఏ ధార్మిక కార్యక్రమాల్లో రాజకీయ ప్రమేయం, జోక్యం లేకుండా స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే సంప్రదాయాన్ని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. మన పండుగలు వాటి ప్రాముఖ్యత గురించి భవిష్యత్తు తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన చెప్పారు. ఉత్సవాలు నిర్వహణ ఖర్చులు నిమిత్తం మున్సిపల్ కౌన్సిల్ నుంచి 3 లక్షల రూపాయలు, తన వంతుగా గా 50వేల రూపాయలు అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డాక్టర్.మురళీధర్ రావు, రవికుమార్, మోహన్ యాదవ్, కే.రామచంద్రయ్య, బురుజు సుధాకర్ రెడ్డి, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, జి నాగేశ్వర్ రెడ్డి, రామాంజనేయులు, గౌలి వెంకటేష్, బుట్ట వేద వ్రత్, ముత్యం స్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...




**శంకరపట్నం,సెప్టెంబర్ 22 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మొలంగూర్ శివారులోని ఓ వేడుక మందిరంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 20 సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు గుర్రం రామస్వామి, శ్యాంసుందర్,సుధాకర్, లక్ష్మణరావు,బుచ్చిరెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. సాయంత్రం సరదాగా ఆటపాటలతో గడిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**గజ్వేల్ సెప్టెంబర్ 22(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే పూర్వ విద్యార్థుల .అపూర్వ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 సంవత్సరం లో పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం తో 23 సంవత్సరాల తరువాత నాటి వారంతా ఒక చోట చేరి కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ,వారి క్షేమ సంగతులు పంచుకున్నారు. ఆట పాటలు డాన్స్ లతో సందడి చేశారు.ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని అన్నారు. ఇకనుంచి టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్ ఫోన్ ల్లో బంధించుకున్నారు.విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని ,విద్య బుద్దులు నేర్పిన గురువులు ఉపాధ్యాయులు, మరవలేమన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఉపాధ్యాయులు యాదగిరి, బషిరొద్దిన్, విగ్నేశ్వర రావు, వెంకట్ రెడ్డి, కనకయ్య, పరమేశ్వర రావు , శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సుగుణకర్, చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. నాటి ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి మెమొంట్ లను అందజేసి వారి ఆశీస్సులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో విద్యార్థులు భావాన్ని లింగం, మాదాస్ శ్రీనివాస్, బాల్ రాజ్ గౌడ్, భూపతి, హరికృష్ణ, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్, గౌడ్, కిషన్, కొండల్ రెడ్డి, బిక్షపతి, నాగ స్వామి, రాజేష్, నరసింహులు, స్వామి, శివకుమార్, కుమార్, కృష్ణ, కొండల్ రెడ్డి, సంపత్, సంతోష్, వెంకట చారి, రమేష్,లక్ష్మి, స్వాతి, స్వప్న, గీత, జ్యోతి, అరుణ, శారద, స్వప్న, రజిత, శ్యామల, సులోచన, బాలమని, భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థుల తల్లిదండ్రుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా గాలి మాటలు మాట్లాడొద్దు



**-ఇంకెంతకాలం గజ్వేల్ ప్రజలను మభ్య పెడతావు**
**-గురుకుల విద్యకు కాంగ్రెస్ సర్కార్ ప్రాధాన్యత**
**గజ్వేల్ సెప్టెంబర్ 22(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గురుకుల విద్యపై పనికి రాని పని లేని బిఆర్ఎస్ ఓ నాయకుడు గాలి మాటలు మాట్లాడొద్దని, ప్రతి విద్యార్థి పై ప్రభుత్వం రూ లక్ష ఖర్చు చేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ మైనారిటీ గురుకుల పాఠశాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి సర్దార్ ఖాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ తో కలిసి సందర్శించి ఆయన మీడియాతో మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో గాలి మాటలతో పబ్బం గడుపుకుంటున్న పనికి రాని, పని లేని బిఆర్ఎస్ నాయకుడు ఇక పద్ధతి మార్చుకో? ఇక నీ ఆటలు సాగనివ్వము అని స్పష్టం చేశారు. ముఖ్యంగా గురుకుల విద్యాలయాలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం పెడుతున్నట్లు తెలిపారు. మైనార్టీ గురుకుల విద్యార్థులు మంచి ఆహారం, చక్కటి విద్య అందుతున్నట్లు పేర్కొంటుండగా, మెరుగైన ఫలితాలు సైతం వస్తున్నట్లు సంబంధిత వార్డెన్ చెప్పినట్లు ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది నెలల్లోనే సీఎం రేవంత్ సాహసోపేత నిర్ణయాలతో ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును జీర్ణించుకోలేని సన్నాసులు రోడ్లపై తిరుగుతూ ఇష్టం వచ్చినట్టు వాగుతున్నట్లు పేర్కొన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు వారికి బుద్ధి చెప్పినప్పటికీ మార్పు రాలేదని, అలాగే ముంపు గ్రామాల్లో నమ్మించి గొంతు కోసిన బిఆర్ఎస్ పార్టీ నేతలను నిర్వాసితులు నిలదీస్తున్నట్లు తెలిపారు. కాగా ఎల్లంపల్లి నుండి మల్లన్న సాగర్ కు నీటి తరలింపు జరుగుతుండగా, ప్రజలు, రైతులను తప్పుదోవ పట్టించే విధంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటని నిలదీశారు. ఓవైపు కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలు, ఫోన్ ట్యాపింగ్, సీఎం రిలీఫ్ ఫండ్ దుర్వినియోగం, గొర్రెల స్కాం, పర్యాటకశాఖ నిధుల మళ్లింపు తదితర అంశాలపై విచారణ జరుగుతుండగా, త్వరలోనే కెసిఆర్ కుటుంబ సభ్యులు, అప్పటి మంత్రుల బండారం బయటపడనున్నట్లు చెప్పారు. అయితే త్వరలోనే జైలుకెళ్తామని భావించిన వారు ప్రజలను రెచ్చగొట్టే ప్రకటనలతో తప్పుదోవ పట్టిస్తున్నట్లు పేర్కొన్నారు. జంట నగరాలలో చిన్నపాటి వర్షానికి రోడ్లు జలమయమవుతున్న దృష్ట్యా చెరువులు, కుంటల సంరక్షణకు ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటుచేసి కఠిన చర్యలు తీసుకుంటుండగా, బిఆర్ఎస్ పార్టీ పెద్దలు జీర్ణించుకోలేకపోతున్నట్లు ఎద్దేవా చేశారు. పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి పేదను ఆర్థికంగా తీర్చిదిద్దడమే తమ ముందున్న ప్రథమ కర్తవ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో జగదేవాపూర్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహారెడ్డి, వహీద్, యాదయ్య కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు నాయకులు సమీర్, అజ్గర్, వర్గల్ మోహన్, జగదేవ్ పూర్ కరుణాకర్, ప్రవీణ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఇండియన్ గ్యాస్ లో గ్యాస్ బండ గుది బండేనా..



**-కల్వకుర్తి నియోజకవర్గం సెప్టెంబర్ 22**
**-డెలివరీ ఛార్జీల పేరుతో ఘరానా మోసం...**
**-గ్యాస్ డెలివరీ పేర్లతో లక్షల్లో అక్రమార్జన...**
**-గ్యాస్ సిలిండర్ల అదనపు వసూళ్లు ఆగేదెట్ల...**

**సెప్టెంబర్ 22 (మన వార్త ప్రతినిది)** కల్వకుర్తి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ దర్జాగా రాజమార్గంలో లూటీ చేస్తున్నారు.ఒక్కో సిలిండర్ నుంచి రూ.20,30,40, కమిషన్లు తీసుకుంటూ అక్రమ వసూళ్లకు దర్జాగాపాల్పడుతున్నారు. స్పందించాల్సిన సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది.ఓవైపు ప్రకృతి జీవత్వంతో అల్లాడిపోతున్న ప్రజలు,మరోవైపు నిత్యావసర సరుకులు ధరలు కుటుంబ పోషణ బరువైన పరిస్థితి మరోవైపు ఉండగా అకాల భారీ వర్షాలతో పాలేరు ఏరు ప్రవాహంతో రైతులు కూలీలు తీవ్రంగా నష్టపోయి మనోవేదన చెందుతున్న వేళ కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఇండియన్ గ్యాస్, నిర్వాహకులు డెలివరీ చార్జీల పేరిట ప్రజల నుండి నిర్దాక్షిణ్యంగా వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నారు, నిబంధనలు తుంగలో తొక్కి గ్యాస్ ఏజెన్సీ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు.నిబంధనల ప్రకారం 30 కిలోమీటర్ల వరకు గ్యాస్ ఏజెన్సీలు ఎలాంటి డబ్బులు తీసుకోకుండా ప్రతి కుటుంబానికి డెలివరీ చేయాల్సి ఉండగా అలా చేయకుండా ప్రతిరోజు ఇండియన్ గ్యాస్ ఆటో డ్రైవర్లు గ్యాస్ ఇచ్చే టైంలో బుక్ లో ఒక రేటు తీసుకునేది మరొక రేటు మినిమం ఇండియన్ గ్యాస్ వారు 50,60 రూపాయలుకూడాతీసుకుంటున్నారు.బుక్ లో రేటు రాయటం మాత్రం ప్రభుత్వం రేటు రాస్తున్నారు. ఇదేమిటనే కస్టమర్లు అడుగుతే ఒక 50 రూపాయలు మాత్రమే కదా ..?మాకు ఇవ్వాల్సిందని అంటున్నారు.బుక్ చేయకుండా గ్యాస్ ఇవ్వటం లేదు బుక్ చేస్తున్నప్పుడు ప్రభుత్వం రేటు యధావిధిగా మెసేజ్ వస్తుంది, కానీ ఆ విధంగా గ్యాస్ యజమాన్యం గ్యాస్ ఆటో డ్రైవర్లతో దోపిడీకి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కొక్క ప్రదేశంలో నేరుగా 10 నుండి 12 సిలిండర్లు వేస్తున్నారు.ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్. గప్ చుప్ బండ్లు. టిఫిన్ సెంటర్లో.హెూటల్ లో 2 నుండి 3 సిలిండర్లు కనిపిస్తాయి.ఇలా రోజు లక్షలలో డబ్బులు వసూళ్లకు పాల్పడుతూ అక్రమ ఆర్జన కు పాల్పడుతున్న గాని సంబంధిత జిల్లా డివిజనల్ స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు దారితీస్తోంది.

## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మార్పు ప్రభుత్వం మానుకోవాలి



**గజ్వేల్ సెప్టెంబర్ 22(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగించవద్దు అని గజ్వేల్ కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి అన్నారు ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ కిరాణా అసోసియేషన్ కార్యాలయంలో కిరాణా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ యువజన విభాగం అధ్యక్షుడు రావికంటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు తెలుగు విశ్వవిద్యాలయానికి ఉన్న పేరును మార్చవద్దు అని ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు,భారత దేశం మెచ్చిన నాయకుడు పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యానికి కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్, సముద్రాల హరినాథ్, ఉప్పల శ్రీనివాస్,గజ్వేల్ కిరాణా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మెట్ రాములు, రామ్ మర్యాల శ్రీనివాస్, కాపర్తి వైకుంఠం,శ్రీహరి,రాము,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దంపల్లి గ్రామంలో వైద్య శిబిరం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట సురక్ష ఆసుపత్రి డాక్టర్ తిరుపతి ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం పెద్దంపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ప్రజలు డాక్టర్ తిరుపతి గ్రామం ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్,మలేరియా,డెంగ్యూ లాంటి వ్యాధులు వర్షాకాలంలో సంక్రమిస్తాయి కావున సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.ఇంటిలో ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి తెలిపారు. ముమ్ముందు ఇలాంటి సేవలు మరెన్నో చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది అనిల్ కుమార్, పల్లవి, గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## తుమ్మేటి సమ్మిరెడ్డి కుటుంబాన్ని కొమ్మిడి రాకేశ్ రెడ్డి పరామర్శ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 22(మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని కొమ్మిడి రాకేశ్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల కొండల్ రెడ్డి, తిరుమల్,సమ్మిరెడ్డి,సతీష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి మహిళ మృతి...



**జహీరాబాద్, సెప్టెంబర్ 22 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** పిడుగు పడి ఓ మహిళ మృతి చెందినట్లు హద్నూర్ ఎస్ఐ రామానాయుడు పత్రికా ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గం నాల్కల్ మండలం న్యాంతాబాద్ గ్రామంలో బుచనెల్లి నాగమ్మ (41) ఉదయం పొలంలో పనులకు వెళ్ళి, సాయంత్రం ఇంటికి వచ్చే సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అదే వర్షంలో ఇంటికి వస్తున్న సదరు మహిళపై పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతురాలి కుమారుడు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చంద్రశేఖర్ ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి...




**మేడిపల్లి, సెప్టెంబర్ 22, మన వార్త** తీవ్ర అనారోగ్యానికి గురై దుర్గాభాయ్ దేశముఖ్ అసుపత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ చంద్రశేఖర్ ను పీర్జాదిగూడ బీఆర్ఎస్ నాయకులు జక్క వెంకట్ రెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఆయున త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను జక్కవెంకట్ రెడ్డి పరామర్శించి తన వంతుగా కొంత ఆర్థిక సహాయం అందజేసి వారికి ధైర్యం చెప్పారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మానవతాదృకృథంతో ప్రతి ఒక్కరూ వారికి, కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని ఫోన్ పే, గూగుల్ పే ద్వారా తోచిన ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. దాతలు ఫోన్ పే, గూగుల్ పే ం91హొ8688863815 ఈ నెంబరకు సహాయం అందించలి అని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, 4వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు యాసారం శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో వాహనాల తనిఖీ ...





**వేములవాడ సెప్టెంబర్ 22 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో లేబర్ అడ్డ వద్ద వాహనాల తనిఖీ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై రమేష్ మరియు ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించడం జరిగింది. ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు మాట్లాడుతూ ప్రతి వాహనదారులు విధిగా ఎలిమిట్ ధరించాలని మరియు అన్ని ధ్రువపత్రాలు ఉండాలని తెలిపారు. మరియు మద్యపానం సేవించి వాహనం నడపవద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన మరియు సరైన ధృవపత్రాలు లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభలో పాల్గొన్న కోనేరు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 22 (మన వార్త ప్రతినిధి)** కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం క్లబ్ లో జరిగిన సిపిఎంపార్టీ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ ఏచూరి సీతారాం సంస్మరణ సభలో పాల్గొని ఆయున చిత్రవటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లాల కార్యదర్శి షబ్బీర్ పాషా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు గారు,22వ వార్డు కౌన్సిలర్ మసూద్ సంకిభావన అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కూన వెంకటేష్ గౌడ్ దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్, 22, (మన వార్త)** గాజులరామారంలోని కెవిఎస్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన ప్రముఖ వ్యాపారవేత్త, సంఘసేవకులు కూన వెంకటేష్ గౌడ్ దశదిన కర్మ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్,అంజన్ గౌడ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్,అడ్వకేట్ కమలాకర్, మసూద్,చిన్నా చౌదరి,నల్ల ప్రసాద్ గౌడ్,గోవర్ధన్ రెడ్డి,బోయినీ మహేష్, ఆసిఫ్,సంధ్య,ఇస్మాయిల్,సయ్యద్ సాజిద్,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా సమాశమం



**గంభీరావుపేట సెప్టెంబర్ 22 మన వార్త ప్రతినిధి**
జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దళితులు 15% గా ఉన్న కాలంలో అంబేద్కర్ మనకి 15% రిజర్వేషన్స్ ఇచ్చారు. ఇప్పుడు మనం దాదాపు 25% నుండి 30% నికి పెరిగాము. అందుకే రిజర్వేషన్ లు సరిపోక కొందరికి ఆ ఫలాలు దక్కడం లేదు.. దక్కని వారిలో మాదిగలే కాదు మాలలు కూడా ఉన్నారు. ఈ పరిస్థితిలో అందరికీ న్యాయం జరగాలంటే ఉన్నవాటిని పంచడం కాదు.. మన శాతానికి తగ్గట్టు రిజర్వేషన్ పెంచాలి.. ఆ తరువాత పంచాలి. రాజ్యాంగం ప్రకారం దళితుల్లో ఉన్న ప్రతీ ఒక్కరికి 15%అవకాశాలు ఉండాలి.. అది మాలైన,మాదిగయినా, రెల్లి అయినా 15% అవకాశాలు ఉండి తీరాలి. అయినా కొందరికి అందడం లేదు కనుక %ూజ% లో ఉన్న పేదలకోసం %జుఔ ూజ% పేరుతో 10% ఇవ్వాలి. లేదంటే దళితులందరికి అవకాశాలు తగ్గిపోతాయి. క్రిమి లేయర్ వల్ల మాల మాదిగలంతా రిజర్వేషన్ కి దూరం అయిపోతారు. అంబేద్కర్ మాలలని దూషించడం వెనుక పెద్ద కుట్ర ఉంది. ఈ కారణాలతో మనం వర్గీకరణ పై వ్యతిరేకత వ్యక్తం చేయబోతున్నాం. మన పోరాటం కేంద్ర నిర్ణయం పైనే కానీ రాష్ట్రాల నిర్ణయంపై కాదు..మాల /మహర్ అనబడే ఈ వర్గానికి జరుగుతున్న అన్యాయం పై ప్రజల్లో చైతన్యం తీసుకు రావడానికి మనం సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు లక్కం బాబు, నాయకులు నాందేడ్ అనిల్ కుమార్ మరియు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు, నాందేడ్ మనోజ్ కుమార్, దోసల రామ చంద్రం, పట్టణ అధ్యక్షులు జంగ రాకేష్, మద్దెల బాలరాజు, జెల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలి



**–కెపి. వివేకానంద్ వినతి పత్రం**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్, 22, (మన వార్త)** ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దుందిగల్ మున్సిపాలిటీ "డి.పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్" ఇళ్ల లబ్ధిదారులు కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ కలిసి మంచి నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద మౌలిక వసతుల కల్పనను కృషిచేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ పొందిన లబ్ధిదారులు కొందరు ఇప్పటికే వారి కేటాయించిన ఫ్లాట్లలో నివసిస్తున్నారని వారికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, ఉపాధ్యక్షులు భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్, 22, (మన వార్త)** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నిజాంపేట్ లోని శ్రీనివాస్ నగర్ నందు "స్ఫూర్తి ఉమెన్స్ గ్రూప్" ఆధ్వర్యంలో ప్రతీ యేటా నిర్వహించే బతుకమ్మ వేడుకల పోస్టర్ ను ఈరోజు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, నిజాంపేట్ కార్పొరేటర్ రాఘవేందర్ రావు కలిసి ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ పువ్వులలో అమ్మవారిని చూస్తూ మహిళలంతా ఒకదగ్గర చేరి ఐకమత్యంగా ఆటలాడుతూ అమ్మవారిని కొలుస్తూ ఆడిపాడే వేడుక బతుకమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఉమెన్స్ గ్రూప్ అధ్యక్షురాలు కొడారి రమాదేవి, ఉమాదేవి, శివకుమారి, గీత, పల్లవి, రమాదేవి, మంజుల, యశస్విని, రాజేశ్వరి, చందు, లక్ష్మి, భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమేధ్యేయంగా ప్రతినిత్యం అందుబాటులో ఎమ్మెల్యే




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్, 22, (మన వార్త)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. దీనిపై అనుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో నెలకొని ఉన్న సమస్యలు త్వరితగతిన పూర్తిచేసి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

# కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

**శంకరపట్నం, సెప్టెంబర్ 22 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం గొల్లపల్లి శివారులో గుర్తుతెలియని కారు ఢీకొని ఇద్దరికీ గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన గూళ్ల సదయ్య మరియు పూదరి స్వామి ఇద్దరూ ద్విచక్ర వాహనంపై కొత్తగట్టు నుండి మొలంగూర్ కు వస్తున్న క్రమంలో గొల్లపల్లి శివారులోని భూముకుంట వద్ద హుజురాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న కారు వెనుక నుండి ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# విద్యుత్ షాక్ తో యువకుడి మృతి



**జమ్మికుంట, సెప్టెంబర్ 22( మన వార్త ప్రతినిధి):** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రామ్ ఆశిష్ (25) అనే యువకుడు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆశిష్ బ్రతుకుతెరువు కోసం జమ్మికుంట పట్టణంలోని ఒక మేస్త్రి వద్ద పని చేయుటకు శనివారం సాయంత్రం వచ్చాడని వారు తెలిపారు. సాయంత్రం మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో గల తన మేస్త్రి ఉండడానికి ఏర్పాటు చేసిన రూమ్ లోకి వెళ్లి స్నానం చేసి తన డ్రాయర్ బనియన్ ను ఆ రూమ్ కాంపౌండ్ వాల్ పై వేయగా అక్కడ ఉన్న వైరు కు తగిలి షాక్ కొట్టి కింద పడిపోగా చికిత్స నిమిత్తం జమ్మికుంట లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ ధ్రువీకరించినట్లు కృతడి బావ పన్నేలాల్ కుమార్ రాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.